# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం : కడియం | 2

సంపుటి : 01 | సంచిక : 277 | వరంగల్ | శుక్రవారం, 07 ఆగస్టు 2026 | పేజీలు : 02



## సందెపొద్దు.. కనువిందు

సాయంకాల వేళ, పొద్దు గూకె జామున.. గూటికి చేరే పక్షుల కిలకిల రాగాల మధ్యన.. ప్రకృతి లోగిళ్లలో, మిరుమిట్లు గొలిపే కాంతుల మధ్య నింగిలో సేద తీరుతున్న రంగుల లోగిలి.. మనసును కట్టిపడేసి, ఆకాశపు అంచుకు తీసుకెళ్లిన రమ (కమ) ణీయ దృశ్యం.. పాలకుర్తి మండల కేంద్రంలో గురువారం సాయంత్రం  చిరు జల్లుల అనంతరం ఆకాశంలో ఏర్పడ్డ దృశ్యం..

*- పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి*



## తిరుమలగిరిలో వీడీసీ సమావేశం

పాలకుర్తి వాణి,  పాలకుర్తి : జనగాం జిల్లా పాలకుర్తి మండలం  తిరుమలగిరి గ్రామం లో వీడీసీ కమిటీ  సమావేశం నిర్వహించారు. సమావేశంలో  పచ్చదనం పరిశుభ్రత, వితంతువులు, అనాధ పిల్లల గురించి చర్చించారు. పాఠశాల పోషణ కార్యక్రమం లో భాగంగా స్కూల్ గార్డెన్ పనులు చేపట్టారు.  పాలకూర విత్తనాలు నాటారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ చెరుపల్లి మమత, ఉపసర్పంచ్ ఈర్ల రాజు, వీడీసీ అధ్యక్షులు కూటికంటి రాజు, ఉపాధ్యక్షులు K.కరుణాకర్,కార్యదర్శి U.రేణుక, బాలవికాస ప్రతినిధి రాజారపు వినయ్  కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**పాలకుర్తి వాణి, స్టేషన్ ఘన్‌పూర్ :** పేద వర్గాల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం స్టేషన్ ఘన్‌పూర్ మండలం నమిలిగొండ శివారులోని కస్తూరిభా గాంధీ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన 2లక్షల 50వేలతో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ మరియు లక్షా 50వేలతో హైమాస్ లైట్లను ప్రారంభించారు. 40లక్షలతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నమిలిగొండ గ్రామంలో 23లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయలతో నిర్మించనున్న కూడా రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు, మహిళా, పేద వర్గాల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య, నమిలిగొండ సర్పంచ్ కోమల, కౌన్సిలర్లు, వివిధ



శాఖల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## పిఆర్టియు టీఎస్ మండల
# అధ్యక్షుడిగా గీరెడ్డి ప్రమోద్ రెడ్డి

**పాలకుర్తి వాణి, స్టేషన్ ఘన్‌పూర్ :** స్టేషన్ ఘన్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో PRTU TS మండల శాఖ సర్వ సభ్య సమావేశంలో మండల అధ్యక్షలుగా మరోకసారి ZPHS తాటికొండ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న గీరెడ్డి ప్రమోద్ రెడ్డ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సర్వసభ్య సమావేశంనికి ముఖ్య అతిధిగా జనగామ జిల్లా PRTUTS ప్రధాన కార్యదర్శి నూకలు ఎల్లారెడ్డి ఎన్నికల పరిశీలకులుగా గిరెడ్డి సురేష్ కుమార్ ని గొట్టెముక్కుల శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. 2026 2028 సంవత్సరాలకు గానూ ఎన్నుకొన్న నూతన మండల కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా వంగ రఘుగ గౌడ్, మండల బాధ్యులుగా మధుబాబు, విజేందర్, T. మంజుల, వెంకటయ్య స్వీకరించారు. కార్య క్రమంలో రాష్ట్ర బాధ్యులు K. ప్రకాశం, పిట్టల వెంకటేశ్వర్లు, K. ప్రవీణ్..A. భాస్కరరెడ్డి, V మురళి,పింగిలి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు కృష్ణమూర్తినకి పరామర్శ

**పాలకుర్తి వాణి, రఘునాథపల్లి :** రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి తల్లి మల్లమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎస్‌బీ హెడ్ కానిస్టేబుల్ సారంగపాణి, హనుమకొండ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సదయ్య, కొమ్మిరెడ్డి రాజిరెడ్డి ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



WANTED
విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341